సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ కడియం కావ్య

వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రత్యేక దృష్టి : ఎంపీ కావ్య

హనుమకొండ, నవంబర్ 6 : వరంగల్ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెడుతోందని, దీంతో నగర రూపురేఖలు మారనున్నాయని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. వరంగల్ నగరాభివృద్ధిపై మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సంబంధించిన వివరాలను బుధవారం మీడియా సమావేశంలో ఎంపీతోపాటు, మేయర్ సుధారాణి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌డ్డి, కేఆర్ నాగరాజు, కలెక్టర్లు ప్రావీణ్య, సత్యశారదా దేవి వెల్లడించారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ రాష్ట్రం లోనే రెండో పెద్ద నగరమైన వరంగల్‌ను రెండో రాజధానిగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో సమగ్ర అభివృద్ధికి సీఎం కృషి చేస్తున్నారన్నారు. మామునూరు ఎయిర్ పోర్టు త్వరలోనే సాకారం కానుందన్నారు. భూ సేకరణ పూర్తయితే పనులు ప్రారంభమవుతాయన్నారు. వరంగల్ నగరానికి సంబంధించి రెండు రైల్వే లైన్లు వస్తున్నాయని అందులో ఒకటి నష్కల్ నుంచి హసన్‌పర్తి వరకు, మరొకటి చింతలపల్లి వరకు ఉన్నట్లు తెలిపారు. ఇప్పటికే నష్కల్–హసన్‌పర్తి మార్గానికి రైల్వే బోర్డు నుంచి ఆమోదం లభించిందన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు వెల్నెస్ సెంటర్ మంజూరైందన్నారు. వరంగల్‌లో సైనిక్ స్కూల్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీ వెల్లడించారు. ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మాట్లాడుతూ సీఎం పర్యటన నేపథ్యంలో వరంగల్ నగరానికి వరాల జల్లులు కురిపించన్నట్లు తెలిపారు. భద్రకాళి చెరువు పూర్తి స్థాయిలో మంచినీటి కేంద్రంగా మార్చడానికి ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. కలెక్టర్ నీటి విడుదల ప్రక్రియ పూర్తి చేసిన వేంటనే చెరువు శుద్ధి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. భద్రకాళి మాఢ వీధుల అభివృద్ధి, నాలాల విస్తీర్ణం, కాజీపేట ఆర్‌వోబీ పనులు చేపట్టనున్నట్లు లిపారు. కులగణన సర్వేకు అందరూ సహకరించాలని కోరారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ భద్రకాళి చెరువు పూడిక తీయడానికి చెరువులోని నీటిని తొలగించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. కాపువాడ వద్ద నుంచి రోజు 500 క్యూసెక్కుల నీటిని వదిలేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. స్మార్ట్ సిటీ పథకం కింద చేపడుతున్న భద్రకాళీ బండ్ సుందరీకరణ పనులను కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ వరంగల్ నగరం నుండి ఇన్ ఫ్లో ఉందని, హనుమకొండ నగరం నుంచి అవుట్ ఫ్లో ఉందన్నారు. అధికారుల సమన్వయంతో భద్రకాళి చెరువు పూడికతీత పూర్తి చేయాలన్నారు. సమావేశంలో బల్దియా కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే తదితరులు పాల్గొన్నారు.

నవచేతన పుస్తక ప్రదర్శన ప్రారంభం

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 6 : జాతీయ పుస్తక వారోత్సవాలు, బాలల దినోత్సవం సందర్భంగా హనుమకొండ అశోకా కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసిన నవచేతన పుస్తక ప్రదర్శనను ఎంపీ డాక్టర్ కడియం కావ్య దంపతులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పుస్తకపఠనంతోనే ప్రపంచ విజ్ఞానం సాధ్యమవుతుందన్నారు. పుస్తక ప్రియులు, విద్యార్థులు, విద్యాసంస్థలు, గ్రంథాలయాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT PARKAL

O.S.NO. 53 OF 2024

Between:-
1. Doggila Shireesha
2. Doggila Dhatri
3. Doggila Elisha
(The Petitioner No.2 being minor rep., by his natural mother and guardian Doggila Shireesha)
..Plaintiffs

And
1. Whosoever it may concern
2. The State of Telangana through District Collector, Hanumakonda.
3. The Thasildhar, Nadikuda, Hanumakonda Dist.,
4. The Executive Engineer, Irrigation Division No.4, Mulugu District
..Defendants

PUBLIC NOTICE

It is hereby informed that the above named plaintiffs filed the above suit to declare the plaintiffs as legal heirs of late Doggila Kiran enabling the plaintiffs to get the death benefits if any. If anybody have any objection in declaring the plaintiffs as legal heirs of deceased Doggila Kiran they can file their objections before the Principal Junior Civil Judge at Parkal on 05-12- 2024 at 10.30 a.m., If no objections are received the Court grant the relief as prayed for in the suit.

//BY ORDER OF THE COURT//
Sd/- **BANDELA SWAMY**
Advocate - Parkal, Cell: 9849778043

సీఎంఆర్ఎఫ్‌కు టెస్కాబ్ చైర్మన్ విరాళం

హనుమకొండ, నవంబర్ 6 : వరద బాధితుల సహాయార్థం టెస్కాబ్, డీసీసీబీ సొసైటీ ఉద్యోగుల వేతనం నుంచి రూ.1.50కోట్ల విరాళం చెక్కును టెస్కాబ్ డైరెక్టర్లు, యూనియన్ నాయకులతో కలిసి టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు బుధవారం సీఎం క్యాం పు కార్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సమక్షంలో సీఎం రేవంత్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా టెస్కాబ్, డీసీసీబీ యాజమాన్యానికి సీఎం అభినందనలు తెలిపారు. వైస్ చైర్మన్ కొత్తకు రుమ సత్తయ్య, డైరెక్టర్లు చిట్టి దేవేందర్ రెడ్డి, బొజారెడ్డి, వేంకటేశ్వరరావు, రమేశ్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

WANTED HELPERS

jobs Apply Now!

★హైదరాబాద్ నందు 5 స్టార్ హోటల్‌లో పని చేయుటకు "హెల్పర్లు" కావలెను. 12 గంటల డ్యూటీ, 18,000/- జీతం, రూమ్+ఫుడ్ ఫ్రీ. వయస్సు: 18-30 సం॥లు. No Consultency, Direct Job. Contact: 9885283513.
NT-335863_All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

CHANGE OF NAME

I, **CHINTAKINDI SRINIVAS LAXMAN** S/o Laxman Gangaram Chintakindi R/o H.No.1-7-1326, Flat No.502, Road No.5, VSM Nilayam, Advocates Colony, Hanamkonda, Hanamkonda. Have changed my name from **CHINTAKINDI SRINIVAS LAXMAN** to **CHINTAKINDI SRINIVAS** and solemnly declare.

CHANGE OF NAME

★I, **AFREEN KHANAM** (Old Name) W/o. ABDUL HAMEED KHAN, R/o. H.No: 2-1-260, STREET: DUBBA WADA, Mandal: METPALLY-505325, District Jagtial, Telangana, Have changed my name as **AFREEN NAAZ.**
NTK-325733

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

కుల గణన షురూ

- జిల్లా వ్యాప్తంగా ఇంటింటి సర్వే
- నగరంలో క్షేత్రస్థాయిలో పరిశీలించిన మేయర్, కమిషనర్

వరంగల్ : హనుమకొండ జిల్లాతోపాటు మహా నగరపాలక సంస్థ పరిధిలోని 66 డివిజన్లలో ఇంటింటి కుటుంబ, కుల సర్వే ప్రారంభమైంది. బుధవారం నుంచి మొదలైన కుల సర్వేను మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడేలు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే తొలి మూడు రోజులు ఇంటింటికీ స్టిక్కరింగ్ వేయనున్నారు. మేయర్ గుం డు సుధారాణి 29వ డివిజన్‌లో సర్వేను లాంఛనంగా ప్రారంభించి, ఇంటింటికీ స్టిక్కరింగ్ వేసే ప్రక్రియను పరిశీలించారు. కమిషనర్ 6, 31వ డివిజన్లలో సర్వే తీరును పరిశీలించి. అధికారులకు దిశా నిర్దేశం చేశా రు. ఇప్పటికే గ్రేటర్‌లోని 2,90,969 గృహాల్లో సర్వే చేసేందుకు 1674 మంది ఎన్యుమనేటర్లు, 168 మం ది సూపర్‌వైజర్లను నియమించారు. ఈ నెల 9 నుంచి వాస్తవ సర్వే ప్రారంభమవుతుందని తెలిపారు. ఇప్పటికే కుల సర్వేకు సంబంధించిన ప్రశ్నావళి బుక్‌లెట్‌లను ఎన్యుమనేటర్లకు అందజేశారు. సర్వేకు వచ్చే ఎన్యుమనేటర్లకు ప్రజలు సహకరించాలని కోరారు. కాగా, మేయర్ సుధారాణి సొంత డివిజన్‌లో ప్రజల నుంచి ఆగ్రహాన్ని చవిచూశారు. సర్వే ప్రారంభించేందుకు బల్దియా అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమానికి రెండు గంటలు ఆలస్యంగా రావడంతో ప్రజలు మేయర్ తీరుపై మండిపడ్డారు.

హసన్‌పర్తి మండలం మడిపల్లిలో జ్వరంతోనే సర్వే చేస్తున్న టీచర్ అనిత

కులగణనతో పాదర్శకంగా సంక్షేమ ఫలాలు

ఎల్కతుర్తి : కులగణన కార్యక్రమం ద్వారా పారదర్శకంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలన్ని పేదలకు అందుతాయని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. మండల కేంద్రంలో జరుగుతున్న సర్వేతోపాటు మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 3లక్షల కుటుంబాలకు 1916 గణకులను నియమించినట్లు తెలిపారు. ప్రతి కుటుంబం సర్వేలో భాగస్వాములు కావాలని కోరారు. అలాగే, రైతులు తేమ లేకుండా ధాన్యం తెచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. కార్యక్రమంలో డీఆర్డీవో నాగ పద్మజ, డీసీఎస్‌వో కొమురయ్య, సివిల్ సప్లయ్ డీఎం మహేందర్, డీపీఎం ప్రకాశ్, తహసీల్దార్ జగత్‌సింగ్, ఏవో రాజ్‌కుమార్, ఐకేపీ ఏపీఎం రవీందర్, ఎంపీవో రవిబాబు పాల్గొన్నారు.

సర్వే అనంతరం స్థానిక ఎన్నికలు

శాయంపేట : సమగ్ర కుటుంబ సర్వేతో కుల గణన చేపట్టి బీసీలకు చట్టబద్ధత కల్పించిన అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శాయంపేట బీసీ కాలనీలో సర్వేను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ బీసీలకు రిజర్వేషన్ కల్పించి డిసెంబర్ 15 తర్వాత స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. సర్వే కోసం మండలంలో 95 మంది ఇన్యుమరేటర్స్ పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాజమణి, ఎంపీడీవో ఫణిచంద్ర, ఏఎంసీ వైస్ చైర్మన్ మారెపల్లి రవీందర్, నాయకులు పాల్గొన్నారు.

హనుమకొండ లష్కర్ బజార్ 7వ డివిజన్‌లో కుటుంబ సర్వే చేస్తున్న ఉపాధ్యాయురాలు

పరకాలలో..

పరకాల : 10వ వార్డులో సర్వేను మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనితా రామకృష్ణ అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్ రెడ్డి, కమిషనర్ సుష్మ, కౌన్సిలర్లు పసుల లావణ్య, మడికొండ సంపత్‌కుమార్, ఏకు రాజు, దామెర మొగిలి, బండి రాణి సదానందం, మార్క ఉమా రఘుపతి, నల్లెల్ల జ్యోతి అనిల్ పాల్గొన్నారు.

పలు మండలాల్లో..

నడికూడ/కమలాపూర్/దామెర/ఐనవోలు : నడికూడ మండలం కంఠాత్మకూర్‌లో స్పెషల్ ఆఫీసర్ మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో సర్వే ప్రారంభించారు. పంచాయితీ కార్యదర్శి భార్గవి, కారోబార్ రమేశ్, ఎంపీవో చేతన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే, కమలాపూర్ మండలంలో సర్వేను ఎంపీడీవో బాబు, ప్రత్యేకాధికారి రాంరెడ్డి పరిశీలించారు. దామెర మండలంలోని ఓగులాపురంలో కార్యదర్శి ఇంజపల్లి నరేశ్ ఆధ్వర్యంలో సర్వే చేపట్టగా అధికారులు సతీశ్‌కుమార్, రమేశ్, ఉమారాణి, గ్రామస్తులు మన్నెం ప్రకాశ్‌రెడ్డి, రాసమల్ల కిరణ్ పాల్గొన్నారు. అలాగే, పులుకూర్తి, దామెరలో సర్వే నిర్వహించారు. ఐనవోలు మండలంలో 16 వేల కుటుంబాలను ప్రాథమిక గుర్తించినట్లు ఎంపీడీవో వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

ఎల్కతుర్తి : కులగణన ఎన్యూమరేటర్లతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రావీణ్య

వరంగల్ : బాలసముద్రంలో సర్వేను పరిశీలిస్తున్న కమిషనర్ అశ్వినీ తానాజీ వాకడే

శాయంపేట : బీసీ కాలనీలో ఇంటికి సర్వే స్టిక్కర్‌ను అంటిస్తున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

విద్యార్థి ప్రాణాన్ని కాపాడిన ఎస్సై

దామెర, నవంబర్ 6 : మండల కేంద్రానికి చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థి సొనబోయిన యువరాజ్ (15) పురుగుల మందు తాగడానికి ప్రయత్నించగా విషయం తెలుసుకున్న దామెర ఎస్సై కొంక అశోక్ వెంటనే స్పందించి, అతడిని కాపాడాడు. ఈ ఘటన బుధవారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. యువరాజ్ వరంగల్ పున్నేల్ క్రాస్ రోడ్డులోని ఏకశిల రెసిడెన్షియల్ స్కూల్‌లో చదువుతున్నాడు. దీపావళికి ఇంటికి వచ్చి హాస్టల్‌కు వెళ్లడం ఇష్టం లేదని తల్లిదండ్రులతో గొడవపడి ఇంట్లో నుంచి పారిపోయాడు. తన వద్ద సెల్‌ఫోన్‌తో పురుగుల మందు డబ్బాను ఫొటో తీసి, తండ్రి కృష్ణకు వాట్సాప్ చేశాడు. ఆందోళన చెందిన తండ్రి కృష్ణ వెంటనే ఎస్సై కొంక అశోక్‌కు ఫోన్ చేసి విషయాన్ని తెలుపగా స్పందించిన ఎస్సై విద్యార్థి సెల్‌ఫోన్ లొకేషన్ తెలుసుకుని, సిబ్బందితో అక్కడికి వెళ్లి యువరాజ్ చేతిలోని పురుగుల మందు డబ్బాను లాక్కున్నారు. అనంతరం విద్యార్థిని పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి కౌన్సెలింగ్ ఇచ్చి, తల్లిదండ్రులకు అప్పగించారు. విద్యార్థి ప్రాణాన్ని కాపాడిన ఎస్సై అశోక్, కానిస్టేబుళ్లను గ్రామస్తులు అభినందించారు.

దాడి చేసిన పలువురిపై కేసు

కమలాపూర్, నవంబర్ 6 : మండలంలోని అంబాలలో బోయిని శ్రావణ్, బోయిని శ్రీకాంత్‌పై దాడి చేసిన దేశిని రాజయ్య అతడి కొడుకులు దేశిని తిరుపతి, దేశిని శ్రీకాంత్, గుర్రం రాజేశ్‌తోపాటు మరికొంతమందిపై కేసు నమోదు చేసినట్లు సీఐ హరికృష్ణ బుధవారం తెలిపారు. దేశిని రాజయ్య ఇంటి నిర్మాణం కోసం ఇసుక తరలించేందుకు ట్రాక్టర్ తీసుకుని వాగుకు వెళ్లగా అక్కడే ఉన్న బోయిని శ్రావణ్ ఆ ట్రాక్టర్ తాళం తీసుకుని పంచాయతీ వద్దకు వెళ్లాడు. అక్కడ ఇరువురి మధ్య వాగ్వాదం జరుగడంతో సాయంత్రం దేశిని రాజయ్య అతడి కుమారులు, మరికొంత మంది అంబాల వాగు వద్ద బోయిని శ్రావణ్‌పై దాడి చేశారు. అలాగే, బోయిని శ్రావణ్‌కు సహకరిస్తున్నావంటూ బోయిని శ్రీకాంత్ ఇంట్లోకి చొరబడి కూడా దాడికి పాల్పడ్డారు. ఇరువురు బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలి

హనుమకొండ, నవంబర్ 6: గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానం రద్దు చేయడంతో పాటు పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికుల రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పుల్లా అశోక్ డిమాండ్ చేసారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పల్లె రామన్న, ప్రధాన కార్యదర్శి యాకయ్య, మామిండ్ల రమేశ్, కే యోసోబు, కే ఎలీషా, ఏ వెంకటేశ్వర్లు, బండి శంకర్, ఐలమ్మ పాల్గొన్నారు.

పోస్టర్లు ఆవిష్కరించిన వీసీ

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 6 : కాకతీయ విశ్వవిద్యాలయంలో డిసెంబర్ 7 నుంచి 9 వరకు డిపార్టుమెంట్ ఆఫ్ హిస్టరీ, టూరిజం మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో జరిగే 49వ యాన్యువల్ కాంగ్రెస్ ఆఫ్ ది ఎఫిగ్రాఫికల్ సొసైటీ ఆఫ్ ఇండియా, 43వ యాన్యువల్ నేమ్స్ సొసైటీ ఆఫ్ ఇండియా వారి సంయుక్త సమావేశానికి సంబంధించిన పోస్టర్లను వీసీ ప్రొఫెసర్ కే ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పెరటి మల్లారెడ్డి, డీన్ ప్రొఫెసర్ టీ మనోహర్, విభాగాధిపతి చిలువేరు రాజ్‌కుమార్ ఆవిష్కరించారు. అలాగే, కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగే 'కేస్ మెథడ్ ఆఫ్ టీచింగ్' ఒక రోజు సదస్సు పోస్టర్‌ను కూడా వీసీ ఆవిష్కరించారు.

ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం

పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి

హనుమకొండ చౌరస్తా/శాయంపేట, నవంబర్ 6 : ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు, వరంగల్–నల్గొండ–ఖమ్మం ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిళి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండలోని పీఆర్టీయూ జిల్లా కార్యాలయంలో మండల తిరుపతిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లుగా పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు తెలిపారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను గెలిపిస్తే ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్, సీపీఎస్ రద్దు కోసం కృషి చేస్తానని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ, సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు భట్టాపురం మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల్లో శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో సంఘం రాష్ట్ర, జిల్లా బాధ్యులు దామోదర్‌రెడ్డి, రాష్ట్ర సంఘం మాజీ అధ్యక్షుడు పేరి వెంకటరెడ్డి, రాష్ట్ర సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్‌రావు, మాజీ ప్రధాన కార్యదర్శులు గుండు లక్ష్మణ్, కరీంనగర్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి జాలి రాఘవరెడ్డి, మండల తిరుపతిరెడ్డి, పలీత శ్రీహరి, ఈదునూరి రవీందర్‌రెడ్డి, తిరునగరి శ్రీనివాస్, తిరునాగరి సూరిబాబు, చల్లా రాజిరెడ్డి, గజ్జల విజయకుమార్, కటకం రఘు, సురేందర్, నక్కిరెడ్డి మహేందర్ రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, నీలం రమేశ్, వెంకన్న, నరసింహస్వామి పాల్గొన్నారు. కాగా, పింగిళి శ్రీపాల్‌రెడ్డి గెలుపు కోరుతూ శాయంపేట మండలంలోని గట్లకానిపర్తి, మాందారిపేట, శాయంపేట, పత్తిపాక, కేజీబీవీ, ఎంజేపీ, సోషల్ వెల్ఫేర్ పాఠశాలల్లో మాజీ ఎమ్మెల్సీ బీ మోహన్‌రెడ్డి ప్రచారం నిర్వహించారు. పీఆర్‌టీయూ టీఎస్ మండల అధ్యక్షుడు తోట రాజయుగేంధర్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రాథోడ్, కిరణ్మయి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పింగిళి శ్రీపాల్‌రెడ్డి

కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హసన్‌పర్తి, నవంబర్ 6 : రైతులు నేరుగా కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సూచించారు. మండలంలోని పెగడపెల్లి, వంగపహాడ్, నాగారం, హసన్‌పర్తి, అనంతసాగర్, జయగిరి, పెంబర్తిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. రైతులు ధళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ధాన్యం కొనుగోలులో అవకతవకలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, నాగారంలో డైనేజీ పనులకు భూమి పూజ చేశారు. ప్రభుత్వ పాఠశాలలోని మంచినీటి బావి పూడికతీత పనుల కోసం నిధులు మంజూరు చేస్తానని, వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో అదనపు డీఆర్‌డీవో సుధీర్‌కుమార్, తహసీల్దార్ చల్లా ప్రసాద్, ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్, ఏపీఎం ప్రభాకర్, పీఏసీఎస్ చైర్మన్ మేరుగు రాజేశ్, బిల్లా ఉదయ్‌రెడ్డి, చల్లా గోపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ రాజ్‌కుమార్, మార్కెట్ డైరెక్టర్ పల్లె దయాకర్, వీవోఏలు బుర్ర మమత, ఎర్ర అహల్య, రాజ కుమారి, శ్రవంతి, సుమలత, కనకలక్ష్మి, నాయకులు పొరెడ్డి మహేందర్‌రెడ్డి, రత్నాకర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, రవీందర్, రైతులు రాజ్‌కుమార్, శ్రీనివాస్, గట్టుస్వామి పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగరాజు

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ధర్మసాగర్ : మండలంలోని ధర్మసాగర్, ఎలుకుర్తి, శాయిపేట, క్యాతంపల్లి, జానకీపురం, ముప్పారం, నారాయణగిరి, దేవునూర్, సోమదేవరపల్లె గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ వరి ధాన్యం కొనుగొలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారి, జడ్పీ సీఈవో విద్యాలత బుధవారం ప్రారంభించారు. కేంద్రాలకు రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకురావాలనికోరారు. ఎంపీడీవో అనిల్ కుమార్, ఏపీఎం అనిత పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న సీపీ

పిల్లల చదువులో వెనుకడుగు వద్దు : సీపీ

నయీంనగర్, నవంబర్ 6 : పని ఒత్తిడి ఎంత ఉన్నా పిల్లల చదువు విషయంలో వెనకడుగు వేయవద్దని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా అన్నారు. మెడికల్ సీట్ సాధించిన హోంగార్డు పిల్లలకు బుధవారం ఆయన ట్యాబ్‌లను పంపిణీ చేసి, మాట్లాడారు. పిల్లలు సెల్‌ఫోన్లను పక్కన పెట్టి చదివితే అనుకున్న లక్ష్యాలను సాధిస్తారన్నారు. అనంతరం కమిషనరేట్‌లోని హోంగార్డు చంద్రశేఖర్ కుమార్తె మీనాక్షి, కుమారస్వామి కుమారుడు డేవిడ్ రాజ్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో పోలీసు సంక్షేమాధికారి ఆర్ఐ సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రసాదాల తయారీ సిబ్బందికి సన్మానం

వరంగల్,నవంబర్ 6 : భద్రకాళీ దేవాయంలో ప్రసాదాలు తయారు చేసే సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఆలయంలో నాణ్యమైన ప్రసాదాలను తయారు చేస్తున్నందుకు భాతర ఆహార పరిరక్షణ సంస్థ ఈట్ రైట్ ప్లేస్ సర్టిఫికెట్ ఇచ్చింది. ఈ మేరకు ఈవో శేషుభారతి, ప్రధాన అర్చకుడు శేషు ఆధ్వర్యంలో మట్టెవాడ సీఐ గోపీ బుధవారం సిబ్బందిని శాలువాలతో సన్మానించారు.

'కార్పొరేట్ వైద్యం అందించాలి'

హనుమకొండ, నవంబర్ 6 : ఈహెచ్ఎస్ హెల్త్‌కార్డులపై రూ.10లక్షల గరిష్ట పరిమితితో కంట్రిబ్యూషన్ లేకుండా కార్పొరేట్ దవాఖానల్లో వైద్యం అందించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తూపురాణి సీతారాం డిమాండ్ చేశారు. బుధవారం సుబేదారిలోని కపిల్ హౌస్ ఎదుట ధర్నా నిర్వహించారు. నాయకులు నారాయణగిరి వీరన్న, ఆర్ వెంకటేశ్వర స్వామి, ఎర్రబెల్లి జనార్దన్ రావు, మాడిశెట్టి శేఖర్, బుక్క సిద్ధి రాజయ్య, ఎం రహీం, తాడూరి నిర్మల, జీ మేరి పరికిపండ్ల వేణు, మాతరాశి శ్రీధర్ బాబు పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ జాగ్రత్తగా ఉండాలి

నయీం నగర్, నవంబర్ 6 : ప్రస్తుతం సీనియర్ సిటిజన్స్‌ను సైబర్ నేరగాళ్లు మోసం చేస్తున్నారని, వారు జాగ్రత్తగా ఉండాలని సైబర్ క్రైమ్ ఏసీపీ విజయ్‌కుమార్ సూచించారు. బుధవారం సైబర్ జాగృతి దివాస్ ఆఫ్ సీనియర్ సిటిజన్స్ సందర్భంగా హనుమకొండ సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో సైబర్ క్రైమ్స్‌పై అవగాహన కల్పించారు. సైబర్ క్రైమ్‌కు గురైతే వెంటనే 1930కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు.

30న నిట్ 22వ కాన్వొకేషన్

హాజరుకానున్న డీఆర్డీవో చైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్

హనుమకొండ చౌరస్తా, నవంబర్ 6: వరంగల్ నిట్ 22వ కాన్వొకేషన్ ఈనె